# నిబంధనల పేరుతో వ్యాపారులను వేధించొద్దు

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



మోండా డివిజన్ పాట్ మార్కెట్‌లో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సిటీబ్యూరో, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)/మారేడ్‌పల్లి : ఎన్నికల నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేయడంలో తప్పులేదు.. కానీ నిబంధనల పేరు చెప్పి వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. నగరానికి చెందిన స్వర్ణకారులే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి స్థిరపడి వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారి పట్ల నిబంధనల వంకతో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వ్యాపారులు ఎంతో ఆందోళన, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని మంత్రి తలసాని సూచించారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా గౌతమ్

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 13 : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌గా గౌతమ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్‌కుమార్ బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో గౌతమ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయనకు అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లాస్థాయి అధికారులు, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.



గౌతమ్

# తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారాలు

సిటీబ్యూరో, అక్టోబర్ 13(నమస్తే తెలంగాణ): తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు తెలుగు విశ్వవిద్యాలయం 2021 ఏడాదికి సాహితీ పురస్కారాలు ప్రకటించింది. పద్యకవితా ప్రక్రియలో డాక్టర్ మాడగులఅనిల్‌కుమార్(శ్రీ గిరిజా కల్యాణం), వచన కవితా ప్రక్రియలో తండా హరీశ్‌గౌడ్(ఇన్‌బాక్స్), బాలసాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు(పాపిష్టి డబ్బు), కథానికా ప్రక్రియలో అల్లాడి శ్రీనివాస్(ఎడారిపూలు), నవలా ప్రక్రియలో అప్పలనాయుడు (బహుళ), సాహిత్య విమర్శలో కేపీ అశోక్‌కుమార్(తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం), నాటకం ఎస్డీవీ అజీజ్(తుర్రేబాజ్‌ఖాన్), అనువాద సాహిత్యంలో స్వర్ణకిలారి(లిప్తకాలపు స్వప్నం), వచన రచనల విభాగంలో కోడం పవన్‌కుమార్(కరోనా@లాక్‌డౌన్. 360), రచయిత్రి ఉత్తమ గ్రంథం విభాగంలో విజయ భండారు(గణిక) పురస్కారాల ప్రదానోత్సవానికి ఎంపికయ్యాయి. నాంపల్లిలోని వర్సిటీలో ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాలు అందజేస్తామని వర్సిటీ వీసీ తంగెడ కిషన్‌రావు శుక్రవారం వెల్లడించారు. ఎంపికైన వారికి పురస్కారాల ప్రదానంతోపాటు ఒక్కొక్కరికి రూ. 20,116 నగదును అందజేసి సత్కరిస్తారని తెలిపారు. 2018, 2019, 2020లో వెలువడ్డ పుస్తకాల్లోని పలు విభాగాల్లోని ఉత్తమ రచనలను న్యాయనిర్ణేతల ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.


**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s కమిడి యశోద భర్త కె. నర్సింహారెడ్డి, వయసు 70 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నం. 84, రోడ్ నం.7, ఉమెన్ కోఆపరేటివ్ సొసైటీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్ వారు తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, వట్టినాగులపల్లి గ్రామం వద్దగల సర్వే నం. 35/A/AAలోని ఎ.3-15 గుంటలు విస్తీర్ణం మరియు సర్వే నం. 36/AAలోని ఎ. 3-15 గుంటల విస్తీర్ణం, మొత్తం ఎ.6-30 గుంటలు, తూర్పు: సర్వే నం. 37 & 38, పడమర: సర్వే నం. 32, ఉత్తరం: రోడ్డు & దక్షిణం: సర్వే నం. 34 & 33/1 హద్దులుగల వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు 1) శ్రీమతి ఉమా దూబే భర్త రాజేందర్ ప్రసాద్ దూబే, వయసు సుమారు 58 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇం.నం. 3-23, వట్టినాగులపల్లి గ్రామం, రంగారెడ్డి జిల్లా, TS మరియు SRO శేరిలింగంపల్లి వద్ద డాక్యుమెంట్ నం. 961/2017, తేది: 02-02-2017 ప్రకారం రిజిస్టర్డ్ GPA ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె GPA శ్రీ ఎ. రఘురామ్ తండ్రి ఎ. నారాయణ వయసు సుమారు 42 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, R/o. ఇం.నం. 8-2-120/1/43, నూర్‌నగర్ రోడ్ నం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ వారితో విలువైన అమ్మక ప్రతిఫలానికి అమ్మక ఒప్పందం కుదుర్చుకున్నారు. పైన తెలిపిన అమ్మక వ్యవహారానికి సంబంధించి ఎవరికైనా ఏవిధమైన ఏవైనా అభ్యంతరాలు ఉంటే వారు ప్రస్తుత ప్రచురణ తేదీ నుండి '7' రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాకు వారి వ్రాతపూర్వక అభ్యంతరాలు పంపవలెను. లేనిచో 7 రోజులు ముగిసిన తరువాత ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు మరియు మా క్లయింట్లు సదరు అమ్మక వ్యవహారం పూర్తిచేయుటకు ముందుకు సాగుతారు.

సం/- M/s ఎన్. బొజ్జయ్య (గణేష్)
అడ్వకేట్
ఇం.నం. 3-188/1, ప్లాట్ నం. 671 సౌత్,
నందిహిల్స్, మీర్‌పేట్, హైదరాబాద్-97.
ఫోన్ నం. 9440484059


# ఇద్దరక్కచెల్లెండ్లు ఉయ్యాలో..

### సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



సుల్తాన్‌బజార్, అక్టోబర్ 13 : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పూలను పూజించే సంస్కృతి ఒక్క తెలంగాణ రాష్ట్రానిదేనని సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి పలు రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటికి పూజలు నిర్వహించి ఉత్సాహంగా ఆడిపాడారు. అనంతరం మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు 'రామ రామ ఉయ్యాలో.. రాములోరి సీత ఉయ్యాలో..' అంటూ ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.బాలకృష్ణ, ఎస్ఎఫ్‌సీ కోఆర్డినేటర్ వెంకటరమణతోపాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల ఆవరణలో బతుకమ్మలకు పూజలు నిర్వహించి ప్రారంభిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ తదితరులు

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి

రవీంద్రభారతి /ఖైరతాబాద్, అక్టోబర్ 13 : రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలని 6 నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ శ్రీదేవి అన్నారు. శుక్రవారం రవీంద్రభారతిలో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన, ప్రచారం, నడక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ.. ఆరోగ్య తనిఖీల వలన బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభం దశలోనే గుర్తించవచ్చునన్నారు. ఈ ఇలాంటి బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన సదస్సును నిర్వహిస్తున్న ఎంజెఎం క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్ జయలతను అభినందించారు. లుంబిని పార్కు నుంచి రవీంద్రభారతి వరకు ఎంజెఎం ఆసుపత్రి వైద్యబృందం ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన వాక్ కొనసాగింది. ఎంజెఎం ఆసుపత్రి డైరెక్టర్ జయలత, ట్రస్ట్ సిఈఓ మీనాక్షి, తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, ఎంజెఎం ఆసుపత్రి డాక్టర్ జయంతిరెడ్డి పాల్గొన్నారు.




ఎమ్మెన్‌జే హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

# ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తాం

### టీఎస్‌డీఎఫ్ ప్యానెల్ విజ్ఞప్తి



ప్యానెల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ గట్టు శ్రీనివాసులు

రవీంద్రభారతి, అక్టోబర్ 13 : తమ ప్యానెల్ గెలిస్తే ఆరోగ్య తెలంగాణ కోసం కృషి చేస్తామని, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లం ప్రవీణ్, ఉపాధ్యక్షుడు ఐఎంఏ తెలంగాణ చైర్మన్ డాక్టర్ గట్టు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పల్లం ప్రవీణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్‌కు మొదటిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వైద్యుల ఫోరం(టీఎస్‌డీఎఫ్) ప్యానెల్ ద్వారా పోటీ చేస్తున్నామని, మా ప్యానెల్‌పై పోటీ చేస్తున్న వైద్యుల సంఘం(టీఎస్‌డీఎఫ్) ప్యానెల్‌ను గెలిపించాలని కోరారు. టీఎస్‌డీఎఫ్ ఉపాధ్యక్షుడు ఐఎంఏ డాక్టర్ గట్టు శ్రీనివాసులు మాట్లాడుతూ.. మెడికల్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం అయ్యేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న 49వేల వైద్యులు ప్రజల కోసం పని చేస్తున్న (టీఎస్‌డీఎఫ్)ప్యానల్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ ప్యానల్ అభ్యర్థులు డాక్టర్ లింగంగౌడ్, డాక్టర్ చీమ శ్రీనివాస్, డాక్టర్ ఐలయ్యా యాదవ్, డాక్టర్ సీఆర్‌కే ప్రసాద్, డాక్టర్ ఆవుల మురళీధర్, డాక్టర్ పీవీ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఉమాకాంత్ గౌడ్, డాక్టర్ చీకోటి సంతోష్, డాక్టర్ మువ్వ రామారావు, డాక్టర్ వసంతలు పోటీ చేస్తున్నారని తెలిపారు.

# ఎన్నికల ఫిర్యాదులపై 1950 కాల్ చేయండి



మాట్లాడుతున్న అదనపు సీపీ విక్రమ్‌సింగ్ మాన్

సిటీబ్యూరో, అక్టోబర్ 13(నమస్తే తెలంగాణ): ఎన్నికల్లో ఫ్లయింగ్ స్క్వాడ్(ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వేలెన్స్(ఎస్ఎస్‌టీఎస్) బృందాల పాత్ర కీలకమని అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ సూచించారు. శుక్రవారం జోనల్ డీసీపీలు, సిటీ పోలీస్ ఎలక్షన్ సెల్ డీసీపీలు, నోడల్ ఏసీపీలు, ఇన్‌చార్జీలు, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలకు ఆన్‌లైన్‌లో శిక్షణ నిర్వహించారు. టీఎస్‌పీఏ, అదనపు ఎస్పీ వెంకట్‌రావు ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎవరు ఏం చేయాలి? ఏం చేయకూడదు, స్పెషల్ టీమ్‌ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్‌కు(టోల్ ఫ్రీ నంబర్ 1950)కు ఫోన్ చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్సడ్ అస్సెట్ రికవరీ బ్రాంచి-1 (కోడ్-05172), రెండవ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కంప్యూటర్ ఎమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు: 1) శ్రీ కేశావుల రమేష్, తండ్రి : శ్రీ కె. అనంతయ్య, 2) శ్రీమతి కె. రమాదేవి, భర్త : శ్రీ కేశావుల రమేష్, ఇరువురి నివాసం : ఇ.నెం.13-3-1087/26, భరత్ నగర్, జియాగూడ, ఆసిఫ్ నగర్, కర్వాన్ సాహు, హైదరాబాద్ - 500 006, వేరొక చిరునామా: ఇ.నెం.4-4-185, బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 086. వారి నుండి రావల్సిన బకాయి తేది.31.10.2023 నాటికి రూ.1,05,80,853/- (అక్షరాల ఒక కోటి ఐదు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మొదలగునవి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారియైన సెక్యూర్డ్ క్రెడిటార్‌చే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది.07-11-2023 న "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై విక్రయించబడును.

ఆస్తి ఐడి :-SBIN77012203858:- రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, బండ్లగూడ జాగీర్ గ్రామం, సర్వే నెం.51 లోని ప్లాట్ నెం.152 & 153లతో గల ఖాళీ నివాస స్థలంలో 200 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన 945 (GF) + 945 (FF) =1890 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల రెండంతస్తుల ఇల్లు యావత్తు ఆస్తి రాజేంద్రనగర్ ఎస్ఆర్ఓ వద్ద తేది.17.05.2007న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5148/2007 ప్రకారం శ్రీ కేశావుల రమేష్, తండ్రి: శ్రీ కె. అనంతయ్య గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : 30' వెడల్పు రోడ్డు, దక్షిణం : ఇరుగు పొరుగు వారి భూమి, పడమర : ఇరుగు పొరుగు వారి భూమి, ఉత్తరం : 20' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ.1,40,00,000/- ధరావత్తు: రూ.14,00,000/- బిడ్ పెంపుదల: రూ.20,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 07-11-2023, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

1. ఆసక్తి గల బిడ్డర్లు https://ibapi.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి మరియు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డీను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది. 2. ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను. 3. అధీకృత అధికారి వద్ద గల సమాచారం & వివరముల ప్రకారం సదరు ఆస్తి పై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. అయిననూ ఆసక్తిగల బిడ్డర్లు స్వయంగా ఎన్‌కంబరెన్స్‌లు, వేలం వేయు ఆస్తి యొక్క టైటిల్ & క్లైమ్‌లు/హక్కులు/ బకాయిలు/ ఆస్తికి సంబంధించిన వాటి గురించి బిడ్ సమర్పణకు ముందు తెలుసుకోవలెను. ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు, నియమాలకు ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి, శ్రీ డి.జి. సురేష్ ఆత్రేయ, 9440201771 మరియు శ్రీ పి. ప్రభాకర్, 7386623173 మరియు బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp హెల్ప్ లైన్ +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి:helpdesk@mstcindia.co.in వారిని సంప్రదించవచ్చును. 4. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ : www.ibapi.in లో సంప్రదించండి.

తేది: 12-10-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్, SBI, SARB-1, కోఠి, హైదరాబాద్